భారతీయ సాంకేతిక విజ్ఞాన సంస్థ హైదరాబాద్
भारतीय प्रौद्योगिकी संस्थान हैदराबाद
Indian Institute of Technology Hyderabad

JINDAL STEEL

**Media Release**

# Jindal Steel and IIT Hyderabad to Establish Centre of Excellence (CoE) for Advanced Steel Solutions

**Highlights:**

- Centre to combine **IITH's technical capabilities** with Jindal Steel's manufacturing, metallurgical and engineering expertise.
- Focus on applications across **infrastructure, construction, defence, power, transportation and heavy engineering**.
- Centre to support **application development, technical demonstrations, training, industry engagement and knowledge sharing**.

---

**Hyderabad, August 20, 2026:** Jindal Steel, one of India's leading steel manufacturers, and the **Indian Institute of Technology Hyderabad (IITH)** have signed a Memorandum of Understanding (MoU) to establish the **Jindal Steel Centre of Excellence (CoE) for High-Strength, Value-Added and Value-Engineered Steel Products and Solutions** at the IIT Hyderabad campus.

The first-of-its-kind Centre will accelerate the application and adoption of advanced steel solutions across **infrastructure, engineering, construction and strategic industrial sectors**. The Centre will combine **IITH's technical capabilities** with Jindal Steel's manufacturing, metallurgical and engineering expertise to develop and demonstrate applications for high-strength, value-added and value-engineered steels. These solutions are aimed at offering **higher performance, lower material consumption, reduced weight, faster execution, improved durability and better lifecycle economics**.

The applications will span **buildings and bridges, penstocks and large-diameter pipes, defence, yellow goods and heavy equipment, power plants, refineries, transportation, heavy engineering and other critical industrial applications**. The Centre will work with **designers, consultants, engineers, fabricators, EPC companies, equipment manufacturers and project developers** to identify applications and facilitate the adoption of advanced steel grades.

Jindal Steel will invest in developing a **physical Centre of Excellence (CoE)at the IIT Hyderabad campus**, which will serve as a hub for **application development, technical demonstrations, training, industry engagement and knowledge sharing**.

**Speaking on the partnership, Prof. B S Murty, Director, IIT Hyderabad, said** "This Centre of Excellence strengthens IITH's role in promoting advanced steel solutions across India's engineering, infrastructure and industrial sectors. It will enable faculty and students to work closely with industry on real-world applications and demonstrate how high-strength and value-engineered steels can drive efficiency, performance and sustainability. We look forward to an impactful partnership with Jindal Steel."

**Mr V R Sharma, Managing Director, Jindal Steel, said:** "Partnering with IIT Hyderabad is a major step in expanding the use of high-strength and value-engineered steel across India's infrastructure, engineering and industrial sectors. By combining IITH's technical capabilities with Jindal Steel's manufacturing, metallurgical and engineering expertise, the Centre will demonstrate solutions that are stronger, lighter, faster and more efficient across a wide range of applications. Our goal is to accelerate their adoption in real-world projects."

The partnership will include **application development programmes, workshops, symposia, industry-academia training, demonstration projects, student internships and placements, academic modules and industry engagement initiatives**. The Centre will also engage with **industry stakeholders, government agencies and end users** to support technical evaluation and enable the adoption of advanced steel solutions at scale.

**About Jindal Steel:**

Jindal Steel is one of India's foremost integrated steel producers, renowned for its scale, efficiency, and commitment to excellence. Operating on a robust mine-to-metal model, the Company leverages captive resources, Advanced Manufacturing capabilities, and a global distribution network to deliver high-performance steel solutions.

With an investment footprint exceeding **USD 12 billion**, Jindal Steel runs state-of-the-art facilities in **Angul, Raigarh, and Patratu**, and maintains strategic operations across India and Africa. Its diversified and future-ready product portfolio underpins core sectors such as infrastructure, construction, and manufacturing, powering progress through strength and sustainability.

**About IITH:**

IITH, established in 2008, has reached a respectable position in academics, research, technology development, and Start-ups in a short span of 17+ years. In the National Institutional Ranking Framework (NIRF-2025), IITH is ranked 7th among Engineering institutes (crossing a first-generation IIT this year), and is ranked 6th in Innovation, while it has maintained its rank within the top 10 Engineering Institutes ever since NIRF was launched. IITH is ranked 588th in the QS World University Rankings 2027 and 270th in the QS Asian University Rankings 2026 (123rd globally in citations per faculty). IITH has recorded a major leap in the QS World University Rankings by Subject 2026, entering the global Top 400 in Engineering & Technology with a rank of 395, marking a sharp improvement from the 501–550 band in 2025. IITH secured 46 positions by 31 faculties in the Stanford /Elsevier Global Top 2% Scientists list 2025 across two categories. IITH has been striving for excellence with its vision of "Inventing & Innovating in Technology for Humanity," guided by its newly adopted Sanskrit Motto, "नवोन्मेषेण देशनिर्माणम्" (Nation Building through Innovation).

With 350+ full-time Faculty, 350+ non-teaching Staff and 6140+ Students (PG+PhD students accounting for about 60%), IITH has a strong research focus with 5830+ R&D Projects worth of Rs. 1845+ Cr (Rs. 245+ Cr funding in 2025-26), 14,040+ Publications, 2,85,210+ Citations, 165 h-index, 790+ Patents, 400+ granted patents (250 Patents in 2025, i.e., almost a patent on every working day in 2025), and about 300 Start-ups (that have generated 1100+ jobs with a revenue of Rs. 1500+ Cr).

The thrust areas of research at IITH are: Next-Generation Telecommunications, Autonomous Navigation, Robotics & Intelligent systems, Semiconductors & Devices, Additive Manufacturing, Advanced Materials & Critical Minerals, Materials characterisation, Catalysis, Healthcare, Energy, Sustainability, Climate Change, Smart Mobility, EV technology, Quantum technologies, Nuclear Energy, Computational Engineering, Design, AR/VR, Waste management, and Rural development.

---

Follow us on Instagram, LinkedIn, Twitter, Facebook, and YouTube for the latest updates. **To know more, please visit** *https://www.iith.ac.in/* **|| You can view all press releases/notes from IIT Hyderabad at: https://pr.iith.ac.in/press-release || Cell: 8331036099 | Email: pro@iith.ac.in**

# జిందాల్ స్టీల్ మరియు ఐఐటీ హైదరాబాద్ అధునాతన ఉక్కు పరిష్కారాల కోసం సెంటర్ ఆఫ్ ఎక్స లెన్స్ (CoE) ఏర్పాటు ముఖ్యాంశాలు:

**ముఖ్యాంశాలు:**

● జిందాల్ స్టీల్‌కు చెందిన తయారీ, మెటలర్జీ మరియు ఇంజినీరింగ్ నైపుణ్యాలను ఐఐటీ హైదరాబాద్ సాంకేతిక సామర్థ్యాలతో సమన్వయం చేస్తూ ఈ కేంద్రం పనిచేస్తుంది.

● మౌలిక సదుపాయాలు, నిర్మాణ రంగం, రక్షణ, విద్యుత్, రవాణా మరియు భారీ ఇంజినీరింగ్ రంగాల్లో అనువర్తనాలపై ప్రధానంగా దృష్టి సారిస్తుంది.

● అనువర్తనాల అభివృద్ధి, సాంకేతిక ప్రదర్శనలు, శిక్షణ, పరిశ్రమలతో భాగస్వామ్యం మరియు విజ్ఞాన భాగస్వామ్యానికి ఈ కేంద్రం మద్దతు అందిస్తుంది.

---

**హైదరాబాద్, ఆగస్టు 20, 2026:** భారతదేశంలోని ప్రముఖ ఉక్కు తయారీదారులలో ఒకటైన **జిందాల్ స్టీల్** మరియు **భారతీయ సాంకేతిక విద్యాసంస్థ హైదరాబాద్ (IITH)**, ఐఐటీ హైదరాబాద్ క్యాంపస్‌లో **అధిక బలం, విలువ ఆధారిత మరియు విలువ-ఇంజినీర్డ్ ఉక్కు ఉత్పత్తులు మరియు పరిష్కారాల కోసం జిందాల్ స్టీల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (CoE)**ను ఏర్పాటు చేసేందుకు అవగాహన ఒప్పందం (MoU)పై సంతకం చేశాయి.

ఈ తరహాలో దేశంలోనే తొలిసారిగా ఏర్పాటు కానున్న ఈ కేంద్రం, **మౌలిక సదుపాయాలు, ఇంజినీరింగ్, నిర్మాణం మరియు వ్యూహాత్మక పారిశ్రామిక రంగాల్లో** అధునాతన ఉక్కు పరిష్కారాల అనువర్తనం మరియు వినియోగాన్ని వేగవంతం చేయనుంది. అధిక బలం, విలువ ఆధారిత మరియు విలువ-ఇంజినీర్డ్ ఉక్కు ఉత్పత్తులకు సంబంధించిన అనువర్తనాలను అభివృద్ధి చేసి, ప్రదర్శించేందుకు **ఐఐటీ హైదరాబాద్ సాంకేతిక సామర్థ్యాలను** జిందాల్ స్టీల్‌కు చెందిన **తయారీ, మెటలర్జీ మరియు ఇంజినీరింగ్ నైపుణ్యాలతో** ఈ కేంద్రం సమన్వయం చేస్తుంది. ఈ పరిష్కారాల ద్వారా **అధిక పనితీరు, తక్కువ ముడి పదార్థ వినియోగం, తగ్గిన బరువు, వేగవంతమైన అమలు, మెరుగైన మన్నిక మరియు మెరుగైన జీవితకాల వ్యయ-ప్రయోజనాలు** అందించడమే లక్ష్యంగా ఉంది.

ఈ అనువర్తనాలు **భవనాలు మరియు వంతెనలు, పెన్‌స్టాక్‌లు మరియు పెద్ద వ్యాసం కలిగిన పైపులు, రక్షణ రంగం, ఎర్త్‌మూవింగ్ మరియు నిర్మాణ పనుల్లో ఉపయోగించే భారీ పరికరాలు (Yellow Goods), భారీ పరికరాలు, విద్యుత్ ప్లాంట్లు, రిఫైనరీలు, రవాణా, భారీ ఇంజినీరింగ్ మరియు ఇతర కీలక పారిశ్రామిక అనువర్తనాలకు** విస్తరించనున్నాయి. అధునాతన ఉక్కు గ్రేడ్‌ల అనువర్తనాలను గుర్తించి, వాటి వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ఈ కేంద్రం **డిజైనర్లు, కన్సల్టెంట్లు, ఇంజినీర్లు, ఫ్యాబ్రికేటర్లు, EPC సంస్థలు, పరికరాల తయారీదారులు మరియు ప్రాజెక్ట్ డెవలపర్లతో** కలిసి పనిచేస్తుంది.

జిందాల్ స్టీల్, **ఐఐటీ హైదరాబాద్ క్యాంపస్‌లో భౌతిక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (CoE)**ను అభివృద్ధి చేసేందుకు పెట్టుబడి పెట్టనుంది. ఈ కేంద్రం **అనువర్తనాల అభివృద్ధి, సాంకేతిక ప్రదర్శనలు, శిక్షణ, పరిశ్రమలతో భాగస్వామ్యం మరియు విజ్ఞాన భాగస్వామ్యం** కోసం ఒక కీలక కేంద్రంగా పనిచేయనుంది.

### ఈ భాగస్వామ్యం గురించి మాట్లాడుతూ, ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి మాట్లాడుతూ:

"ఈ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ భారతదేశంలోని ఇంజినీరింగ్, మౌలిక సదుపాయాలు మరియు పారిశ్రామిక రంగాల్లో అధునాతన ఉక్కు పరిష్కారాలను ప్రోత్సహించడంలో ఐఐటీ హైదరాబాద్ పాత్రను మరింత బలోపేతం చేస్తుంది. వాస్తవ ప్రపంచ అనువర్తనాలపై పరిశ్రమతో కలిసి పనిచేసేందుకు అధ్యాపకులు మరియు విద్యార్థులకు ఇది అవకాశం కల్పిస్తుంది. అధిక బలం కలిగిన మరియు విలువ-ఇంజినీర్డ్ ఉక్కు ఉత్పత్తులు సామర్థ్యం, పనితీరు మరియు సుస్థిరతను ఏ విధంగా మెరుగుపరచగలవో ప్రదర్శించేందుకు ఈ

కేంద్రం దోహదపడుతుంది. జిందాల్ స్టీల్‌తో ప్రభావవంతమైన భాగస్వామ్యం కోసం మేము ఎదురుచూస్తున్నాము.”

**జిందాల్ స్టీల్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వి.ఆర్. శర్మ మాట్లాడుతూ:**

“ఐఐటీ హైదరాబాద్‌తో భాగస్వామ్యం భారతదేశంలోని మౌలిక సదుపాయాలు, ఇంజినీరింగ్ మరియు పారిశ్రామిక రంగాల్లో అధిక బలం కలిగిన, విలువ-ఇంజినీర్డ్ ఉక్కు వినియోగాన్ని విస్తరించడంలో ఒక ముఖ్యమైన ముందడుగు. ఐఐటీ హైదరాబాద్ సాంకేతిక సామర్థ్యాలను, జిందాల్ స్టీల్‌కు చెందిన తయారీ, మెటలర్జీ మరియు ఇంజినీరింగ్ నైపుణ్యాలతో సమన్వయం చేయడం ద్వారా, వివిధ రకాల అనువర్తనాల్లో మరింత బలమైన, తేలికైన, వేగవంతమైన మరియు సమర్థవంతమైన పరిష్కారాలను ఈ కేంద్రం ప్రదర్శిస్తుంది. వాస్తవ ప్రపంచ ప్రాజెక్టుల్లో వీటి వినియోగాన్ని వేగవంతం చేయడమే మా లక్ష్యం.”

ఈ భాగస్వామ్యంలో **అనువర్తనాల అభివృద్ధి కార్యక్రమాలు, వర్క్‌షాప్‌లు, సింపోజియాలు, పరిశ్రమ–విద్యాసంస్థల సంయుక్త శిక్షణ కార్యక్రమాలు, ప్రదర్శన ప్రాజెక్టులు, విద్యార్థుల ఇంటర్న్‌షిప్‌లు మరియు ప్లేస్‌మెంట్లు, అకడమిక్ మాడ్యూల్స్, అలాగే పరిశ్రమల భాగస్వామ్య కార్యక్రమాలు** ఉంటాయి. అధునాతన ఉక్కు పరిష్కారాల సాంకేతిక మూల్యాంకనానికి మద్దతు అందించడంతో పాటు, వాటిని విస్తృత స్థాయిలో అమలు చేయడానికి వీలుగా ఈ కేంద్రం **పరిశ్రమ భాగస్వాములు, ప్రభుత్వ సంస్థలు మరియు తుది వినియోగదారులతో** కూడా కలిసి పనిచేస్తుంది.

# జిందాల్ స్టీల్ గురించి:

జిందాల్ స్టీల్ భారతదేశంలోని ప్రముఖ **సమీకృత ఉక్కు ఉత్పత్తిదారులలో** ఒకటి. విస్తృత స్థాయి కార్యకలాపాలు, సామర్థ్యం మరియు అత్యుత్తమ ప్రమాణాల పట్ల నిబద్ధతకు ఈ సంస్థ ప్రసిద్ధి చెందింది. బలమైన **ఖనిజం నుంచి ఉక్కు వరకు (Mine-to-Metal)** వ్యాపార నమూనాపై కార్యకలాపాలు నిర్వహిస్తూ, సొంత వనరులు, **అధునాతన తయారీ సామర్థ్యాలు** మరియు ప్రపంచవ్యాప్త పంపిణీ నెట్‌వర్క్‌ను వినియోగించి అధిక పనితీరు కలిగిన ఉక్కు పరిష్కారాలను అందిస్తోంది.

**12 బిలియన్ అమెరికన్ డాలర్లకు పైగా పెట్టుబడి** కలిగిన జిందాల్ స్టీల్, **అంగుల్, రాయ్‌గఢ్ మరియు పాత్రతు** ప్రాంతాల్లో అత్యాధునిక ఉత్పత్తి సౌకర్యాలను నిర్వహిస్తోంది. అలాగే, భారతదేశం మరియు ఆఫ్రికాలో వ్యూహాత్మక కార్యకలాపాలను కొనసాగిస్తోంది. సంస్థ యొక్క విభిన్నమైన, భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన ఉత్పత్తుల శ్రేణి **మౌలిక సదుపాయాలు, నిర్మాణం మరియు తయారీ** వంటి కీలక రంగాలకు ఆధారంగా నిలుస్తూ, బలం మరియు సుస్థిరత ద్వారా అభివృద్ధికి దోహదపడుతోంది.

**ఐఐటీ హైదరాబాద్ గురించి:**

2008లో స్థాపించబడిన **ఐఐటీ హైదరాబాద్ (IITH)**, కేవలం **17 సంవత్సరాలకు పైగా** కాలంలోనే విద్య, పరిశోధన, సాంకేతిక అభివృద్ధి మరియు స్టార్టప్‌ల రంగాల్లో గౌరవప్రదమైన స్థానాన్ని సంపాదించింది. **నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (NIRF-2025)**లో ఐఐటీ హైదరాబాద్ ఇంజినీరింగ్ విద్యాసంస్థలలో **7వ స్థానంలో** (ఈ ఏడాది ఒక తొలి తరం ఐఐటీని అధిగమిస్తూ) నిలిచింది. అలాగే, **ఇన్నోవేషన్‌లో 6వ స్థానం** సాధించింది. NIRF ప్రారంభమైనప్పటి నుంచి ఇంజినీరింగ్ విద్యాసంస్థలలో **టాప్-10లో** తన స్థానాన్ని కొనసాగిస్తోంది.

**QS వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ 2027**లో ఐఐటీ హైదరాబాద్ **588వ స్థానంలో**, **QS ఆసియా యూనివర్సిటీ ర్యాంకింగ్స్ 2026**లో **270వ స్థానంలో** (ఒక్కో అధ్యాపకునికి లభించే సైటేషన్ల పరంగా ప్రపంచవ్యాప్తంగా **123వ స్థానం**) నిలిచింది. **QS వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ బై సబ్జెక్ట్ 2026**లో ఐఐటీ హైదరాబాద్ గణనీయమైన పురోగతి సాధించి, **ఇంజినీరింగ్ & టెక్నాలజీలో ప్రపంచ టాప్-400లో 395వ స్థానంతో** ప్రవేశించింది. ఇది 2025లోని **501–550 ర్యాంక్ బ్యాండ్**తో పోలిస్తే గణనీయమైన మెరుగుదల. **స్టాన్‌ఫోర్డ్/ఎల్సేవియర్ గ్లోబల్ టాప్ 2% సైంటిస్ట్స్ లిస్ట్ 2025**లో రెండు విభాగాల్లో ఐఐటీ హైదరాబాద్‌కు చెందిన **31 మంది అధ్యాపకులు మొత్తం 46 స్థానాలను** సాధించారు. **“Inventing & Innovating in Technology for Humanity”** అనే దార్శనికతతో, ఇటీవల స్వీకరించిన **“नवोन्मेषेण देशनिर्माणम्”**

**(ఆవిష్కరణల ద్వారా దేశ నిర్మాణం)** అనే సంస్కృత సూక్తి మార్గదర్శకత్వంలో ఐఐటీ హైదరాబాద్ అత్యుత్తమత సాధనకు కృషి చేస్తోంది.

**350 మందికి పైగా పూర్తికాల అధ్యాపకులు, 350 మందికి పైగా బోధనేతర సిబ్బంది మరియు 6,140 మందికి పైగా విద్యార్థులతో** (వీరిలో సుమారు **60% మంది పీజీ + పీహెచ్‌డీ విద్యార్థులు**) ఐఐటీ హైదరాబాద్ పరిశోధనకు బలమైన ప్రాధాన్యతనిస్తోంది. సంస్థలో **₹1,845 కోట్లకు పైగా విలువైన 5,830కి పైగా R&D ప్రాజెక్టులు** కొనసాగుతున్నాయి. వీటికి **2025–26లో ₹245 కోట్లకు పైగా నిధులు** లభించాయి. సంస్థలో **14,040కి పైగా పరిశోధనా ప్రచురణలు, 2,85,210కి పైగా సైటేషన్లు, 165 హెచ్-ఇండెక్స్, 790కి పైగా పేటెంట్లు**, అలాగే **400కి పైగా మంజూరైన పేటెంట్లు** ఉన్నాయి. **2025లో 250 పేటెంట్లు** దాఖలు చేయబడ్డాయి — అంటే 2025లో దాదాపు **ప్రతి పని దినానికీ ఒక పేటెంట్** దాఖలైనట్లుగా ఉంది. అదేవిధంగా, సంస్థ నుంచి ఆవిర్భవించిన **సుమారు 300 స్టార్ట్‌అప్స్**, **1,100కు పైగా ఉద్యోగాలను** సృష్టించి, **₹1,500 కోట్లకు పైగా ఆదాయాన్ని** ఆర్జించాయి.

ఐఐటీ హైదరాబాద్‌లోని ప్రధాన పరిశోధనా రంగాలు: **తదుపరి తరం టెలికమ్యూనికేషన్స్, స్వయంచాలక నావిగేషన్, రోబోటిక్స్ & ఇంటెలిజెంట్ సిస్టమ్స్, సెమీకండక్టర్లు & పరికరాలు, యాడిటివ్ మాన్యుఫ్యాక్చరింగ్, అధునాతన పదార్థాలు & క్రిటికల్ మినరల్స్, మెటీరియల్స్ క్యారెక్టరైజేషన్, క్యాటలిసిస్, ఆరోగ్య సంరక్షణ, శక్తి, సుస్థిరత, వాతావరణ మార్పు, స్మార్ట్ మొబిలిటీ, ఈవీ టెక్నాలజీ, క్వాంటమ్ టెక్నాలజీలు, అణుశక్తి, కంప్యూటేషనల్ ఇంజినీరింగ్, డిజైన్, AR/VR, వ్యర్థాల నిర్వహణ మరియు గ్రామీణాభివృద్ధి.**

---

Follow us on Instagram, LinkedIn, Twitter, Facebook, and YouTube for the latest updates. **To know more, please visit** *https://www.iith.ac.in/* **|| You can view all press releases/notes from IIT Hyderabad at: https://pr.iith.ac.in/press-release || Cell: 8331036099 | Email: pro@iith.ac.in**